# వాస్తవం

## - సడ్డా సుబ్బారెడ్డి

''కథంటే- కావలసిన చోట ఆనందం అతికించొచ్చు. వద్దనుకుంటే విషాదం తీసెయ్యొచ్చు. ఒక రచయిత పట్ల తనకున్న అభిప్రాయాన్ని కథల ద్వారా ప్రతిబింబింపచేస్తాడు. ఆ విషయం పట్ల అందరికీ అదే అభిప్రాయం ఉండాలనేం లేదు. చాలామంది దాన్ని వ్యతిరేకించొచ్చు. అలా అని కేవలం పాఠకుల కోసమే వ్రాయడు. ఎంతకాదనుకున్నా తను సృష్టించిన పాత్రలు తనకు గుర్తొస్తూనే ఉంటాయి. తప్పు చేయబోతే అవి నిలదీస్తూ ఉంటాయి. అందుకే వాటిని పాటించక తప్పదు''

డోరు తెరుచుకున్న శబ్దానికి తలెత్తిచూశాను.

ఎదురుగా డోర్ కీపర్! గౌరవసూచకంగా తలకొద్దిగా వంచి నావంక చూశాడు.

''ఏమిటీ?'' అన్నాన్నేను.

''ఎవరో ఒకమ్మాయి వచ్చింది సార్. మిమ్మల్ని చూడాలంటుంది. అప్పాయింట్‌మెంట్ తీసుకోలేదట. చాలాదూరం నుండి వస్తున్నానని చెప్పమంది.''

నాకు సంతోషంగా అన్పించింది. నే వెయ్యాల్సిన ప్రశ్నలన్నీ అతడే అడిగి వాటికి సమాధానాలు రాబట్టి అన్ని విషయాలూ నాకు చెబుతున్నందుకు.

''సరే లోపలికి రమ్మను''

అతడు బయటికెళ్లాడు.

చేతిలో ఆరోజే మార్కెట్‌లోకి వచ్చే ఆదివారం వీక్లీ ఉంది. దానిలో నేను వ్రాస్తున్న సీరియల్ వస్తుంది. దాదాపు ఇరవై వారాలనుండి. నన్ను మొట్టమొదట నుండీ ప్రోత్సహించి ఆంధ్రదేశంలో 'నంబర్‌వన్' రైటర్‌గా గుర్తింపురావడానికి సహకరించిన ఆ పత్రిక నాకు తక్కువ రాయల్టీ యిస్తున్నా అందుకు నేను ఒప్పుకున్నాను.

రైటింగ్ ప్రొఫెషన్‌లో నేనే నెంబర్ వన్. ఒక్క నంబర్ వన్నే కాదు ఒకటి నుండి పదివరకూ నేనేనని నా సహ రచయితలూ, విమర్శకులు కూడా ఒప్పుకుంటారు.

సీరియల్ రాసి ఏ ప్రతిక్కి పంపినా నేనడిగినంత రాయల్టీ ఇస్తారు. నా పేరు చూస్తే చాలు పత్రిక అమ్మకాల గ్రాఫ్ ఊహించనంత వేగంగా పెరుగుతుంది. అయినా నేను వేరే పత్రికలకు పంపను.

ఒకమంచి సీరియల్ రాస్తున్నానంటే ముందాపత్రిక్కే ఫోన్ చేసి చెప్తాను. ''ఇంకోవారంలో నా సీరియల్ వస్తుందని ప్రకటన ఇచ్చుకోండని''

ఆ పత్రికంటే అంత అభిమానం నాకు. అయితే- కొన్నిసార్లు తప్పని పరిస్థితుల వల్ల రెండో మూడో వేరేవాటికోసమూ రాశాను.

అప్పటికే పాఠకులు చాలామంది అడుగుతుంటారు.

''మీరు ఆ పత్రికలోనే సీరియల్స్ ఎందుకు రాస్తారు? వేరే వాటికి ఎందుకు రాయరు?'' అని.

పాఠకులడిగే ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఈ స్టేజికి వచ్చిన నాకు లేదు. అయినా చెబుతాను- ''అవంతా నా పర్సనల్ విషయాలు. నో కామెంట్స్ ప్లీజ్''

''మే ఐ కమిన్ సర్?'' వీణ తీవెలను బిగించికట్టి మీటితే పలికినట్టుగా ఉంది ఆ కంఠం.

ఆలోచిస్తున్న నేను తలెత్తి చూశాను.

దాదాపు ఇరవై అయిదేళ్లుంటాయేమో! చాలా అందంగా ఉంది.


''ప్లీజ్..కమిన్'' అని చెప్పి సీట్లో కూర్చోమన్నట్టు కుర్చీవేపు చెయ్యి చూపాను.

తను కూర్చుంది.

నన్ను చూడగానే తన కళ్ళల్లో మెరుపులు, ముఖంలో ఆనందం నేను గమించాను. నాకు తెల్సు-తమ అభిమాన రచయితని కలుసుకుని మాట్లాడానన్న విషయం ఆమెను జీవితకాలమంతా ఆనందంలో ఉంచుతుందని.

''నేను మీ అభిమానిని సర్'' అంది ఆమె కుర్చీలో చాలా ఒద్దికగా కూర్చుని.

దాదాపు ఇరవైయేళ్ల క్రితం నేను నా అభిమాన రచయితను కలుసుకున్నప్పుడు చెప్పిన మొదటి మాట కూడా అదే! అయితే అదెంత పేలవమైనదో ఆ తర్వాత ఆలోచించాక తెలిసింది. మనకిష్టమైన రచయితనుగానీ, నటుణ్ణిగానీ, ఆటగాణ్ణి గానీ, సంగీత దర్శకుణ్ణిగానీ మనం కలిసి మాట్లాడాలనుకుంటాం.



ఏం మాట్లాడాలన్నది ఆలోచించం.

'అభిమానం లేకపోతే అంతదూరం నుండి వచ్చి నన్నెందుకు చూడాలనుకుంటావ్?' అని అడుగుదామని మనసులో అనుకున్నాను.

పైకి అనలేదు.

నేను నవ్వి తలూపాను.

''నీ పేరేంటి? ఏం చదువుతున్నావ్?'' అడిగాను నేను.

''పల్లవి సర్. బి.ఇడి పూర్తిచేసి స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాను సర్.'' అంది చాలా వినయంగా.

నేను తలూపాను.

''మీరు చాలా బాగా రాస్తారు సర్'' అంది తనే మళ్లీ.

''థాంక్యూ''

''ఇపుడొస్తున్న సీరియల్ కూడా చాలా బావుంది సర్''

నేను నవ్వాను. నిజమే ఆ సీరియల్ బావున్నట్టు పాఠకుల నుండి ఉత్తరాలు కూడా ఎడిటర్‌కి చాలా వస్తున్నాయి. వాటన్నిటినీ ఎడిటర్ నాకు పంపిస్తున్నారు. ఏదైనా విమర్శ వస్తే నేను దానికి సమాధానమివ్వాలి. బావుందని పొగుడుతూ వచ్చేవాటిని ఎలానూ పత్రికలో ప్రింట్ చేస్తారు. అలా ప్రింటయిన వాటినే ఆ అమ్మాయి రాకముందు వరకూ చదువుతూ పాఠకుల రెస్పాన్స్ ఎలా ఉందో తెలుసుకుంటున్నాను.

టైం చూసుకున్నాను. పది గంటలు!

పదీ ఇరవైకి ఓ సినీ నిర్మాతకు ఈరోజు అప్పాయింటమెంట్ యిచ్చాను-అన్నట్టు చెప్పడం మరిచా. నేవ్రాసిన నవలని ఈ మధ్యే సినిమాగా తీశారు కథలోని క్యారెక్టర్స్‌ను కొంచెం మార్చి. అది సూపర్ హిట్టయ్యింది. ఆ తర్వాత నా నవలలన్నిటినీ సినిమా తీస్తామని చాలామంది నిర్మాతలు ముందుకొచ్చారు.



ఎం.బి.ఏ 'మార్కెటింగ్' చేసి రచయితగా స్థిరపడ్డాను. ఏ వస్తువును ఎపుడు ఏ మోడల్‌తో, ఏ టెక్నాలజీతో మార్కెట్లోకి దించి ఎలా అమ్మాలో బాగా తెలిసిన వాణ్ణి. అందుకే-ఎవరికీ నా నవలల హక్కులు ఇవ్వలేదు. అదీగాక భరించలేని వ్యయం వల్ల నిర్మాత సినిమా సరిగ్గా తియ్యలేకపోతే, అది ఫ్లాపయితే రచయితగానూ, సినిమా ఫీల్డ్‌లోనూ నాకున్న 'పాపులారిటీ' తగ్గొచ్చు.

డబ్బుమీద ఆశ ఉంటే సంపాదించి తీర్చుకోవచ్చు. వస్తువులమీదా, నగలమీదా, కొత్త కొత్త వాటిమీదా మోజున్నా తీర్చుకోవచ్చు. కానీ 'కీర్తి దాహం' తీర్చుకోలేం. దాన్ని ఎంత తాగితే అంత దాహం అన్పిస్తుంది. తమ పరిసరాలూ, గ్రామం, పట్టణం, రాష్ట్రం...ఇలా ఒకదాని తర్వాత ఒకదానికి తమపేరు వ్యాప్తి చెందుతుంటే ఏదో తెలీని ఆత్మవిశ్వాసం(గర్వం) మొదలై ఆ తర్వాత దానికి అలవాటుపడి అందుకోసం చివరికి ఏ పనిచేయడానికైనా సిద్ధపడతారు. ముఖ్యంగా ఇలాంటి దాహం గ్లామర్ ఫీల్డ్‌లైన

ఏం మాట్లాడాలన్నది ఆలోచించం.

'అభిమానం లేకపోతే అంతదూరం నుండి వచ్చి నన్నెందుకు చూడాలనుకుంటావ్?' అని అడుగుదామని మనసులో అనుకున్నాను.

పైకి అనలేదు.

నేను నవ్వి తలూపాను.

''నీ పేరేంటి? ఏం చదువుతున్నావ్?'' అడిగాను నేను.

''పల్లవి సర్. బి.ఇడి పూర్తిచేసి స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాను సర్.'' అంది చాలా వినయంగా.

నేను తలూపాను.

''మీరు చాలా బాగా రాస్తారు సర్'' అంది తనే మళ్లీ.

''థాంక్యూ''

''ఇపుడొస్తున్న సీరియల్ కూడా చాలా బావుంది సర్''

నేను నవ్వాను. నిజమే ఆ సీరియల్ బావున్నట్టు పాఠకుల నుండి ఉత్తరాలు కూడా ఎడిటర్‌కి చాలా వస్తున్నాయి. వాటన్నిటినీ ఎడిటర్ నాకు పంపిస్తున్నారు. ఏదైనా విమర్శ వస్తే నేను దానికి సమాధానమివ్వాలి. బావుందని పొగుడుతూ వచ్చేవాటిని ఎలానూ పత్రికలో ప్రింట్ చేస్తారు. అలా ప్రింటయిన వాటినే ఆ అమ్మాయి రాకముందు వరకూ చదువుతూ పాఠకుల రెస్పాన్స్ ఎలా ఉందో తెలుసుకుంటున్నాను.

టైం చూసుకున్నాను. పది గంటలు!

పదీ ఇర్వైకి ఓ సినీ నిర్మాతకు ఈరోజు అప్పాయింట్‌మెంట్ యిచ్చాను- అన్నట్టు చెప్పడం మరిచా. నేన్రాసిన నవలని ఈ మధ్యే సినిమాగా తీశారు కథలోని క్యారెక్టర్స్‌ను కొంచెం మార్చి. అది సూపర్ హిట్టయ్యింది. ఆ తర్వాత నా నవలలన్నిటినీ సినిమా తీస్తామని చాలామంది నిర్మాతలు ముందుకొచ్చారు.



ఎం.బి.ఏ 'మార్కెటింగ్' చేసి రచయితగా స్థిరపడ్డాను. ఏ వస్తువును ఎపుడు ఏ మోడల్‌తో, ఏ టెక్నాలజీతో మార్కెట్లోకి దించి ఎలా అమ్మాలో బాగా తెలిసిన వాణ్ణి. అందుకే-ఎవరికీ నా నవలల హక్కులు ఇవ్వలేదు. అదీగాక భరించలేని వ్యయం వల్ల నిర్మాత సినిమా సరిగ్గా తియ్యలేకపోతే.. అది ఫ్లాపయితే రచయితగానూ, సినిమా ఫీల్డ్‌లోనూ నాకున్న 'పాపులారిటీ' తగ్గొచ్చు.

డబ్బుమీద ఆశ ఉంటే సంపాదించి తీర్చుకోవచ్చు. వస్తువులమీదా, నగలమీదా, కొత్త కొత్త వాటిమీదా మోజున్నా తీర్చుకోవచ్చు. కానీ 'కీర్తి దాహం' తీర్చుకోలేం. దాన్ని ఎంత తాగితే అంత దాహం అన్పిస్తుంది. తమ పరిసరాలూ, గ్రామం, పట్టణం, రాష్ట్రం...ఇలా ఒకదాని తర్వాత ఒకదానికి తమపేరు వ్యాప్తి చెందుతుంటే ఏదో తెలీని ఆత్మవిశ్వాసం( గర్వం) మొదలై ఆ తర్వాత దానికి అలవాటుపడి అందుకోసం చివరికి ఏ పనిచేయడానికైనా సిద్ధపడతారు. ముఖ్యంగా ఇలాంటి దాహం గ్లామర్ ఫీల్డ్‌లైన



## జంపింగ్

''ఏమండీ! మన అబ్బాయి హైజంప్‌లో, లాంగ్‌జంప్‌లో ఫస్టొచ్చాడండీ'' అంది భార్య.

''అయితే వాడు పెద్దయ్యాక ఒక పార్టీలోనుండి మరొక పార్టీలోకి నాకన్నా బాగా జంప్ చెయ్యగలడన్న మాట'' అన్నాడు రాజకీయ నాయకుడైన ఆ భర్త తెగ ఆనందపడిపోతూ.

**- చలపాక ప్రకాష్** (విజయవాడ)

## బాధ

''మీ ఆవిడ ఇంజక్షన్ చేయించుకుంటే ఆవిడకన్నా నువ్వెక్కువ బాధపడ్తున్నావేంటి?'' అడిగాడు విచిత్రారావు తన ఫ్రెండు ఆందోళనరావుని.


''ఆ తర్వాత నాచేత వేడినీటితో కాపడం పెట్టించుకుంటుంది మరి.''

## ప్రేమబుల్లెట్

''గులాబి మొక్కకు ముళ్లున్నట్లే లవ్ సింబల్‌కు బాణం గుర్తుంటుంది. ఎందుకో తెలుసా?'' అడిగింది పార్కులో కూర్చున్న ప్రియురాలు, ప్రియుడ్ని చూడకుండా వేరొకతన్ని క్రీగంట చూస్తూ.

''ప్రేమలో మోసపోయి గాయపడ్డ హృదయంలోంచి ప్రేమ బుల్లెట్‌ను తీయడానికి...'' చెప్పాడు ప్రియుడు పార్కులో మరో అమ్మాయి వైపు దొంగచూపులు చూస్తూ.

**- తమ్మిశెట్టి భుజంగరావు** (పాలకొల్లు)




సినీరంగం, రైటింగ్ ప్రొఫెషన్‌లూ, పాలిటిక్స్‌లలో ఉన్న వ్యక్తులకు అధికంగా ఉంటుంది.

అందువల్లే ఆచి తూచి అడుగేసే నేను- నా మొదటి నవలని సినిమాగా తీసిన నిర్మాతే యింకో నవలని సినిమాగా తీస్తానన్నాడు. అతనిమీద నమ్మకంతో సరేనన్నాను. అతడూ యింకాసేపట్లో వస్తాడు ''స్టోరీ డిస్కెషన్స్ కోసం''.

అతడొస్తే వాతావరణం సీరియస్‌గా ఉంటుంది. కనీసం సిగరెట్ తాగడానికి కూడా తీరికుండదు.

సిగరెట్ నోట్లో పెట్టుకుని లైటర్‌తో వెలిగిస్తూ ఆమె వంక చూశాను.

ఒక్కసారిగా ఆమె ముఖంలో చాలా మార్పులొచ్చాయి. మనసులో ఏమనుకుంటుందో నాగురించి.

''సర్ మీరు సిగరెట్లు తాగుతారా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''తాగనని ఎందుకనుకుంటున్నావ్?'' అంతకంటే ఆశ్చర్యంగా అడిగాన్నేను.

సిగరెట్ తాగడమే తప్పు కాదే. మరీ నాలాటి ప్రొఫెషన్‌లో ఉండే వ్యక్తికయితే ఆలోచనలు రావాలంటే అది తప్పనిసరి.

''సిగరెట్‌లో నికోటిన్ ఉంటుంది. సిగరెట్ తాగినపుడు అది పెదాల ద్వారా శరీరంలోకి వెళ్లి రక్తప్రసరణం అధికం చేస్తుంది. అది నరాలమీద పనిచేసి రిలీఫ్‌నిస్తుంది.

టెంపరరీ రిలీఫ్. దానికోసం ప్రాకులాడితే తర్వాత తీరిగ్గా బాధపడాలి. కాన్సర్ వస్తుంది కాబట్టి అని రాసి సిగరెట్ తాగడం తప్పన్నారుగా మీరు'' అంది ఆమె.

''ఒక అలవాటు అది మంచిదైనా చెడుదయినా అది మన చేతుల్లో ఉండాలి. దాన్ని మనం కావాలనుకుంటే పొందగలగాలి. వద్దనుకుంటే విడిచిపెట్టేయాలి. ఒక వ్యసనమైనా, అలవాటైనా మనం దాన్ని అనుకూలంగా మార్చుకోవాలే తప్ప అది మనల్ని ఆడించకూడదు అని కూడా రాశానుగా అదే పుస్తకంలో'' అనికూడా చెప్పొచ్చు.

కానీ అలా చెప్పలేదు నేను.

''చూడు పల్లవీ! ఇపుడు నీ వయసు ఇరవై అయిదు ఉండొచ్చు. ఆదర్శాల గురించీ, సిద్ధాంతాల గురించీ ఆలోచించే వయసు నీది. ప్రతిమనిషికీ అనుభవం పెరుగుతున్న కొద్దీ వాస్తవ పరిస్థితులు అర్థమవుతాయి. అయినా నువ్వన్నట్టు సిగరెట్ తాగటం తప్పే. తప్పని తెల్సినపుడు మరెందుకు తాగుతున్నావంటావేమో! ఎందుకంటే.. రిలీఫ్‌కోసం.. ఆలోచనల కోసం... ఒక్కో మనిషికి ఒక్కో బలహీనత ఉంటుంది. దాన్నిపోగొట్టుకోవడం చాలా కష్టం''

''మరి అంత కష్టమైనప్పుడు దాని గురించి రాసి అది తప్పని చెప్పేదానికంటే అసలు దానిగురించేమీ చెప్పకపోవడం మంచిది కదా సర్. తప్పని పాఠకులకు చెప్పి మీరు అదేపని చేస్తున్నారు. ఇది ఆత్మవంచన కాదా?'' అంది.

ఆమెకు నామీద చాలా కోపంగా ఉన్నట్టుంది.

కానీ నాకు మాత్రం ఆమెను చూస్తుంటే ముచ్చటేస్తుంది-నన్నో పెద్ద రచయితగా పరిగణించకుండా మామూలుగా మాట్లాడుతూన్నందుకూ,

తనవైపువాదనని చాలా బలంగా నిర్మించుకునే ప్రశ్నలు వేసి నన్ను నిలదీస్తున్నందుకూ.

నేనన్నాను.

''చూడమ్మా! ఒక రచయిత తన జీవితకాలంలో చాలా నవల్లూ, కథలూ రాస్తాడు. వేల పాత్రల్ని సృష్టిస్తాడు. ఆ కథల్లోని పాత్రల అలవాట్లే అతడి జీవన పద్ధతులయి ఉండక్కర్లేదు. ప్రతిదీ అతడి అనుభవమే కానక్కర్లేదు. వాటినే అతడూ జీవితమంతా పాటిస్తూ ఉండకపోవచ్చు. అతడి పాత్రల అలవాట్లే అతడికీ ఉండాలంటే అదెంతవరకూ సాధ్యమవుతుందో నువ్వే ఆలోచించు.

'ఒక రచయిత శృంగారం బాగా రాస్తే నిజ జీవితంలో కూడా అందులో అతడు 'ఎక్స్‌పర్టనీ'. ఇంకో రచయిత చేతబడుల గురించి రాస్తే అతడికి చేతబడులగురించి బాగా తెలుసని అనుకోవడం ఎంతవరకూ సబబు?

సిగరెట్ తాగడం, మందుకొట్టడం.. లాంటివి చెడ్డలవాట్లయినంత మాత్రాన అవి అతడికి ఉండవనుకోనక్కర్లేదు''

''మరి నీతులు పాఠకులకు చెప్పడానికేనా సర్! మీరవి పాటించక్కర్లేదా?'' అంది ఆమె. ''మీరు పాటించకుండా పాఠకులుమాత్రం వాటిని ఫాలో అవమని చెప్పడం ఎంతవరకూ న్యాయం''

''నువు సినిమాలు చూస్తావా?'' అడిగాను నేను.

ఊహించని ఈ ప్రశ్నకి తను ఆశ్చర్యపోయింది. ఎందుకని అడుగుతున్నాడోనని అర్థంకానట్టు చూసింది.

చూసి అంది. ''చూస్తాను సర్''

''ఎందుకు చూస్తావ్?''

''ఎందుకేమిటి.. రిలాక్స్ కోసం''

''రిలాక్స్ కోసం..సినిమాలు చూడటంలో నీకు రిలాక్స్ దొరుకుతుంది. నాకు రచనలు చేయడంలోనూ, సిగరెట్ తాగడంలోనూ ఉంది. మనుషుల స్థాయినిబట్టీ, ఆలోచనలను బట్టి ఇవి మారిపోతుంటాయ్. అలా అని నువ్వన్నట్టు కేవలం పాఠకులకోసమే నేను రాయడం లేదు. నేనూ వాటిని పాటిస్తున్నాను. అలా అని ప్రతిదీ పాటించలేను కదా!

రచయిత అంటే అతడేం దైవస్వరూపుడు కాదు.

అతడూ మనిషే. అతడికీ బలహీనతలుంటాయ్.

దాదాపు రెండుక్షోమంది నేన్రాసినవి చదువుతున్నారని పత్రికల అభిప్రాయం. అంతమంది ఎందుకోసం చదువుతున్నారనుకుంటున్నావ్? నేన్రాసే దాంట్లో 'పనికొచ్చే విషయం' ఏమీ లేకపోతే నేను నెంబర్‌వన్ ఎలా కాగలిగాను?

నీకో విషయం తెలుసా! ఒక నవల్లో హీరో అట్టడుగు స్థాయి నుండి జీవితాన్ని ప్రారంభించీ, కమిట్‌మెంట్‌తో జీవితాన్ని నిర్మించుకుని ఎలా గొప్పవాడయ్యాడో రాస్తే వేలాదిమంది దానికి స్పందించి దాన్నే అనుసరించి తమ పరిధిలో గొప్ప వాళ్లయ్యారు. అప్పుడప్పుడూ వాళ్లంతా నా దగ్గిరకొచ్చి వాళ్ల వాళ్ల అభిప్రాయాల్ని చెబుతుంటారు. నా రచనల వల్ల అంత ప్రయోజనం ఉందని తెల్సినపుడు ఇంకా ఇంకా రాయాలన్న రెట్టింపు ఉత్సాహం కలుగుతుంది''

తను వింటోంది. మాటలతో మెస్మరైజ్ చెయ్యడం నాకు చేతకాదు. కేవలం రచనల ద్వారానే చేతవును. అయినా ఆమె వింటుంది.

''నా రచనల్లో ఉండే సిగరెట్ తాగడం మంచిది కాదన్న విషయం చదివి ఆంధ్రదేశంలో కనీసం పదిమందయినా సిగరెట్ మానాలనుకోరా? వాళ్లు మానారా? మానలేదా? అన్నది కాదిక్కడ పాయింట్. కనీసం మారాలన్న ఆలోచన కలిగిందా? లేదా? అలాంటి ఆలోచన కలిగించడానికే మేమంతా రచనలు చేసేది.''

''కానీ మీరు వాటిని పాటిస్తే ఇంకా మంచిదేమో కదాసర్?''

''మంచిదే. కానీ నా బలహీనతలు నాకున్నాయ్. నేనూ మనిషినే''

సిగరెట్ దమ్ము పీల్చి పొగ గాలిలోకి వదలి అన్నాను.

''ఇంట్రావర్ట్‌నయిన నేను చెప్పాలనుకుంటే కలాన్నీ, వినాలనుకుంటే పుస్తకాన్నీ ఆశ్రయిస్తాను. అవే నా జీవితంలో కూడా ఉండకపోవచ్చు. నువ్వూ నీ అభిప్రాయాన్ని రాయి. నువ్వూ ఒక రచయిత్రివి అవ్వు.

ఎందరో ఐఎఎస్‌ల్నీ, ఐపీఎస్‌ల్నీ, లాయర్లనీ, ఛార్టెడ్ అక్కౌంటెంట్‌ల్నీ, టీచర్లనీ, ఆర్థికమంత్రుల్నీ, రాయబారుల్నీ, డాక్టర్లనీ, ఇంజనీర్లనీ తయారుచేసే ఒక టీచర్ కూడా అలాటివాడే అయ్యుండాలన్న నీ ఆలోచన ఎంతవరకూ కరక్టో ఆలోచించు.''

చివరిదమ్ము పీల్చి సిగరెట్ యాష్‌ట్రేలో వేసి అన్నాను.

''రచయిత, నటుడు, ఆటగాడు..మరెవరైనాగానీ, వాళ్ల వాళ్ల రంగాల్లో వాళ్లు గొప్పవాళ్లు. మిగతా అన్ని రంగాల్లోనూ వాళ్లకు 'మినిమమ్ నాలెడ్జ్' కూడా లేకపోవచ్చు. ఒక రచయిత ఒక సంఘటన వల్ల తన అభిప్రాయాన్ని వ్రాస్తాడు. సమాజం తప్పుదారిలో నడుస్తున్నప్పుడూ మన ఆచారాలూ, సంప్రదాయాలూ, నాగరికతా వివరిస్తూ సరైన మార్గమేదో చెబుతాడు. అలా పాటించడం వల్ల లాభాలేవిటో కూడా వివరిస్తాడు.

అవన్నీ కేవలం అతడి అభిప్రాయాలే. అవన్నీ అతడి జీవితంలో జరిగి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అన్నీ పాఠకులకు నచ్చకపోవచ్చు.

నచ్చినవాళ్లు పాటిస్తారు. నచ్చనివాళ్లు విమర్శిస్తారు. నచ్చినవాళ్లల్లో కనీసం ఒకరైనా మారినపుడు ఆ రచయిత లక్ష్యం నెరవేరినట్టే. దానికి మించిన 'అల్టిమేట్ ఆనందం' ఆ రచయితకు యింకెందులోనూ దొరకదు''

చెప్పడం ముగించాను.

ఆమె నా మాటలకు కన్విన్స్ అయిందోలేదో తెలీదుగానీ అయినట్టనిపించింది.

తన చేతిలోని డైరీ తీసుకుని నాదగ్గరకు వచ్చి

''ఆటోగ్రాఫూ, ఫోటోగ్రాఫూతోపాటూ ఓ కొటేషన్ రాసివ్వండి సర్'' నవ్వుతూ అంది.

టేబుల్ డస్క్‌లోంచి ఫోటో తీయి యిచ్చి, డైరీలో కొటేషనూ, ఆటోగ్రాఫ్ రాశాను. తనంది ''మిమ్మల్ని కలవాలంటే అప్పాయింట్‌మెంట్ తీసుకోవాలన్న విషయం కూడా తెలీదుసర్. ఇలా వచ్చి మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు సారీ. అయినా..నాకోసం మీ టైం కేటాయించి మాట్లాడినందుకు చాలా..చాలా థాంక్స్‌సర్''

''వెల్‌కమ్'' అన్నాన్నేను.

''వస్తాను సర్'' కుర్చీలోంచి లేస్తూ అంది.

''సరే''

డోరు దగ్గరకెళ్లి ఒక చేత్తో డోరు తీసింది బయటికి వెళ్లడానికన్నట్లుగా. అప్పుడడిగాను నేను.

''పల్లవీ! నేనో ప్రశ్న అడుగుతాను సమాధానం చెబుతావా?''

''ఏమిటిసర్ అది?'' తల వెనక్కి తిప్పి నావంక చూసి అంది.


''నామీద నీ అభిప్రాయమేంటి?''

తను నవ్వింది.

నిజమే. తన అభిప్రాయం నాకు తెలియాల్సిన అవసరం లేదు.

అంత పెద్ద రచయిత కూడా తన అభిప్రాయం అడుగుతున్నాడనుకుందో, లేక నన్నెక్కడ చెడుగా ఊహించుకుంటుందోనన్న భయంతో అడుగుతున్నాననుకుందో.. కానీ అవేమీ కాదు నేనడగడానికి

## ఆపరేషన్ అదుర్స్



లాస్‌ఏంజిల్స్


మొగుడుగారు షిఫ్ట్‌డ్యూటీ ముగించుకొచ్చి, ఎప్పటిమాదిరిగా 'ఏయ్ వైఫూ.. వేరీజ్ ఫిష్ కర్రీ, వేరీజ్ స్కాచ్.. అని బెల్టుతీసి రెండు దెబ్బలు వేసాడు. ఇదతనికి షరా మామూలే. ఆ భార్య మిసెస్ విలియమ్ గారు, భయభక్తులతో వణికిపోతూ విస్కీ గ్లాసు, ఫిష్ కర్రీ అమర్చింది. అయిదు నిముషాలయ్యాక అదేంటే వైఫూ.. ఫిష్ కర్రీలో ఏదో ఛేంజ్ వుంది. చెమ్టాలు వూడదీయాలా? అని అడిగాడు. ఆ శ్రమ మీకెందుకులెండి.. ఫిష్‌కర్రీలో కలిపిన పాయిజన్ మీ బాడీలోకి వెళ్ళిందిగా.. అంది తాపీగా. యూ... బిచ్.. అని యింకేదో అనబోయి, భయంతో వెనక్కి విరుచుకుపడ్డాడు. హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాక మళ్ళీ బెల్టుతో కొట్టి ఈసారి బీఫ్ కర్రీ అడిగాడు. అది వడ్డించి అతను తిన్నాక చెప్పింది దాంట్లో విషయం కలిపానని.. మళ్ళీ ఢాం...

ఇలా అతను కొట్టడం, ఆవిడ విషం కలపడం.. అతను స్పృహతప్పడం, ఓవారం రోజుల తర్వాత భార్యను కొట్టాలన్నా, కొట్టాక ఆవిడ పెట్టింది తినాలన్నా వణుకు వచ్చేసింది సదరు విలియమ్‌గారికి. ఇంట్లో తినక తప్పదు.. ఎప్పుడేవిషం పెడుతుందో తెలియదు.


ఓరోజు కాళ్ళబేరానికి వచ్చి 'నేను నిన్ను కొట్టను. నువ్వు నాకు విషం పెట్టొద్దు. అన్నాడు. అలాగేనండీ.. అని ఫిష్ కర్రీ తెచ్చి మొగుడిగారికి మురిపెంగా తినిపించింది. అప్పటికి భయపడ్డా, ఆ తర్వాత నమ్మకం కలిగింది. ఈసారి భార్యను కొడితే ఒట్టు... భలే షాక్ ట్రీట్‌మెంటిచ్చింది. కొసమెరుపుగా మొగుడు ఫ్యాక్టరీకి వెళ్ళాక, పక్కింటావిడకి చెప్పింది... ''రోజూ ఆయన ఆగడం భరించలేక, రోజూ నిద్రమాత్రలు కర్రీలోనో, విస్కీలోనో కలిపి విషమని బెదిరించా... డాక్టర్‌నూ మేనేజ్ చేసానంతే. దెబ్బకు దెయ్యం వదిలింది...'' అని మురిసిపోతోంది.

అన్నట్టు ఈ చిట్కా మీకెవరికైనా పనికొస్తే కాపీరైట్ సమస్య లేకుండా వాడుకోవచ్చు.

- రాజి



## డి.వి.నరసరాజు డిసిప్లిన్



ఆనాటి నటుడు, రచయిత అయిన డి.వి.నరసరాజుగారు తెల్సు కదా! ఆయన మంచి రచయితేకాదు డిసిప్లిన్‌గల వ్యక్తి కూడా. అంతా సిస్టమేటిక్‌గా, డిసిప్లిన్‌గా జరుగుతుంది అతని దినచర్య. ఉదాహరణకి చెన్నయ్‌లో నలభయి అయిదు ఏళ్ళు ఉన్నా, హోటల్ భోజనం ఒక్కసారి కూడా చెయ్యలేదట. ఎంతపనిలో ఉన్నా భోజనం టైమ్‌కి ఇంటికి వెళ్ళేవారట. మనలో మనమాట- ఆయన అంత డిసిప్లిన్‌గా ఉన్నారుగనుక ఈనాటికీ ఆయన ఓ ఉన్నత వ్యక్తిగా నిలబడ్డారు. మనం ఇటువంటివారి నుండి నేర్చుకోవలసింది చాలావుంది కదా!

## నాగదేవత మహిమలు

నాగదేవతగా సౌందర్య నటించి, గ్రాఫిక్స్‌తో, స్పెషల్ ఎఫెక్ట్స్‌తో సాయిప్రకాష్‌గారు తీసిన నాగదేవత సినిమా చూసిన చాలామందికి థియేటర్‌లోనే నాగదేవత పూని, అమ్మవారిలా పూనకంతో వూగిపోతున్నారట. అంతగా లీనమై చూస్తున్నారట ఆసినిమా. నాగభక్త ప్రేక్షకులందరూ మిస్ కావద్దు.

**- విరాజి**

కారణం---ఆమె ఒక స్త్రీ అయినందుకు..కోట్ల కొలది మగాళ్లు ఉత్తరాలు రాసినా నాలాటి వాళ్ల ''ఇగో'' తృప్తి చెందదు. కేవలం..కేవలం ఒక స్త్రీ మెచ్చుకుంటే చాలు. ఆ మత్తు అలాటిది.

చెప్పాగదా నాకూ బలహీనతలున్నాయ్!

''ఇంతకుముందు మిమ్మల్ని ఒక దేవుడిగా ఊహించుకున్నాను సరే.

మీకేమీ చెడ్డఅలవాట్లు ఉండవనీ, కథల్లో రాసినట్లుగానే మీ ప్రవర్తన కూడా ఉంటుందనీ.. ఏదేదో ఊహించుకునేదాన్ని. కానీ ఇపుడు మిమ్మల్ని చూసాక అనుభవాల్ని మించింది మరేదీ లేదేమోనన్పిస్తుంది. జీవితాన్ని ఎన్నో కోణాల నుండి పరిశీలించే మీరు చూసేవాళ్లకి మెటీరియలిస్ట్‌లా కనబడతారు గానీ నిజానికి మీరు మెటీయరిస్ట్‌లు కాదు రియలిస్ట్‌లు. వాస్తవంగా ఉంటారు. మేమే పాఠకులం. ఊహాల్లో బ్రతుకుతుంటాం. వాస్తవాన్ని అర్థం చేసుకోవడం వల్ల దానికి దగ్గరగా ఉంటాయి మీ ఆలోచనలు. మేమలా కాదు. ఒక నవల్లో ఒక శృంగార సన్నివేశాన్ని బాగా వివరిస్తే ఈ రచయితకూ అలాటి అనుభవమే ఉండి ఉంటుంది లేకపోతే యింత బాగా రాయగలిగేవాడు కాదు అనుకుంటుంటాం.''

తను శ్వాస తీసుకోవడం కోసం ఆగింది. నేను కుర్చీలో సరిగ్గా కూర్చున్నాను. ఆమే తిరిగీ చెప్పడం ప్రారంభించింది.

''ప్రేమ గొప్పదని నవల్లో చదివిన మేము నిజజీవితంలోనూ అలానే చేయాలనీ ఆలోచిస్తాం తప్పితే పరిస్థితుల గురించి ఆలోచించి అదెంతవరకూ సాధ్యమవుతుందో ఆలోచించం.

మీతో మాట్లాడుతున్నప్పుడు నేనూ ఆలోచించాను సర్. మీ యాభై నవలల్లో ఇరవై 'కథలు'. మిగిలినవి ముప్ఫయ్యి. ఆ ముప్ఫైలో ఒక్కోదానిలో ఒక్కో రంగం గురించి వివరించి రాశారు. వాటిని చదివి ఇన్స్పరయిన వాళ్లు తమ జీవితాల్నీ అలాగే మలుచుకుంటారు.

కథలు చదివి ఇన్స్పయిరైన వాళ్లూ అలాగే ఆలోచిస్తారు. ఏది మంచిది ఏది కాదు ఇవి రెండూ ఏ పాయింట్ దగ్గర విడిపోతాయన్నది చెప్పడం కష్టం. మీ రన్నట్టు చదివే వ్యక్తులమీదా, వాళ్ల ఆలోచనల మీదా, అభిప్రాయాల మీదా ఇలాంటి విషయాలు ఆధారపడి ఉంటాయి.

రచయిత ఏం రాశాడో, రాస్తున్నాడో అవన్నీ అతడి అనుభవాలనీ, అతడూ వాటిని పాటిస్తుంటాడనీ, పాటించాలనుకునే నా అభిప్రాయం చాలా తప్పని తెలుసుకున్నాను సర్. మనుషులు ఎంతగా భ్రమల్లో బ్రతుకుతారో కూడా తెలుసుకోగలిగాను.

ఇంతకుముందైతే మీమీద అభిమానం ఉండేది. ఇప్పుడు గౌరవం కూడా కలుగుతుంది. ఎంతైనా గొప్ప రచయితలు కదా...''

చెప్పడం ఆపింది నవ్వుతూ.

ఒకరాయిని పైకి విసిరితే అది తిరిగి భూమినే చేరడానికి కారణం-

భూమికిగల 'గురుత్వాకర్షణ శక్తి' అని మనందరం చదువుకున్నాం. అలాగే ఒక అందమైన అమ్మాయి వైపు మగాడెందుకు ఆకర్షింపబడతాడు! ఎందుకంటే ప్రేమకోసం. అనుకుంటాంగానీ నిజంగా ప్రేమ కోసం కాదు. ఆ ప్రేమను తనలో దాచుకున్న ఆడదానికోసం.

''థాంక్యూ'' నేనూ నవ్వి తలూపాను.

తలుపు తీసి అద్దాల్లోంచి నన్ను చూస్తూ తనెళ్లిపోయింది.

ఆమెను చూస్తూ మనసులో అనుకున్నాను.

''సిగరెట్ మానుకోవడం వల్ల నాకొచ్చేనష్టమేమీ లేదు. ఆ వ్యసనాన్ని మాని మరోమంచి అలవాటుని నిర్మాణాత్మకమైన వ్యసనంగా మార్చుకుంటాను. నాకింత పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన పాఠకుల కోసం నాకున్న ఈ చిన్న అలవాటును మానుకోలేనా? నేను రాసే విషయాలు పాటించడానికి నేనెందుకు సిన్సియర్‌గా ట్రై చెయ్యకూడదు. ఈరోజు నుండీ సిగరెట్ తాగడానికి కేటాయించే సమయాన్ని మరో పుస్తకం చదవడం ద్వారా గడిపేస్తాను.

మీరనుకోవచ్చు. 'ఆమె వెళ్లకముందే ఇలా ఆలోచించి ఆమెకీ విషయం చెప్పి ఉంటే తనూ సంతోషపడేది కదా తన మాట అంత పెద్ద రచయిత విని పాటించినందుకూ నీకూ ఆమె దగ్గర యింతకంటే మంచి ఇంప్రెషన్ ఉండేది కదా!' అని.

కానీ ముందే చెప్పాగదా!

రచయితగా ఒకటి నుండి పది ర్యాంకుల వరకూ నేనే ఉన్న నాకు అభిమానుల దగ్గిర నుంచి ఇంకా 'మంచి' అన్పించుకోవాలన్న ఇచ్ఛఏమీ లేదు. ఆమె ఒక్కతే నన్ను చెడ్డగా అనుకోవడం వల్ల ఇపుడు పాపులారిటీ కొచ్చిన ఇబ్బందేమీ లేదు.

అయితే-నేను తెలుసుకున్న విషయం ఏంటంటే-

''నేనూ ఇంకా యింకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. ఒక పని ఇతరులకు చెప్పి యిలా చెయ్ అనేముందు మనమూ దాన్ని చేసి, ఆ అనుభవంతో చెబితే అపుడు ఇంకా చాలామంది వింటారు'' అని.

కాదంటారా??

★

